www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

UDYAM - TS-25-0027265

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియెజకవర్గాలలో పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించవలసిన నెం.

944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 47 | మంగళవారం | 22 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04

# స్థానిక సంస్థల ఎన్నికలకు
# బీఆర్ఎస్ కసరత్తు



2

తొలిఅడుగు, హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు నిర్ణయించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# నకిలీ ఆర్.సీలు తయారు చేస్తున్న ముఠా అరెస్టు

తొలిఅడుగు, కర్నూల్ : నకిలీ ఆర్.సీలు తయారు చేస్తున్న నలుగురు ముఠా సభ్యులను కర్నూలు పోలీసులు ఆరెస్టు చేశారు. కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సోమవారం కర్నూల్ త్రీ టౌన్ సీఐ శేషయ్య తో కలసి పాత్రికేల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు.నంద్యాలకు చెందిన షేక్ సుబాన్, షేక్ షాపీర్, డీ. సుధీర్ బాబు, కర్నూలుకు చెందిన పెనుగొండ సూరప్ప నకిలీ ఆర్.సీలు తయారు చేస్తూ పోలీసులకు దొరికిపోయారు.కొన్నిరోజులు క్రితం ద్విచక్రవాహనాల రికవరీ కేసులో ఓవాహనానికి సంబందించిన ఆర్.సీ నకిలీదిగా గుర్తించడంతో పోలీసులు ధర్యాప్తు చేసి ముఠా సభ్యులను గుర్తించినట్లు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు.


3




# హరిహర వీరమల్లు
## బ్లాక్ బస్టర్ హిట్ కావాలని కోరుతూ

తొలిఅడుగు, రాయలసీమ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హీరో గా నటించిన హరిహర వీరమల్లు విజయం సాధించాలని జనసేన శ్రేణులు, అభిమానులు ఈరోజు సాయంత్రం అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ అయ్యాక విడుదల అవుతున్న తొలి చిత్రం హరిహర వీరమల్లు అని పేర్కొంటూ ఈ సినిమా ద్వారా గొప్ప మెసేజ్ ప్రజలకు పవన్ కళ్యాణ్ ఇవ్వనున్నారన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక సినిమాలు తగ్గించుకున్నప్పటికి పవన్ కళ్యాణ్ కు ప్యాన్స్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని అంటూహరిహర వీరమల్లు సినిమా భారీ సక్సెస్ సాధిస్తుందని చెప్పారు. పవన్ కళ్యాణ్ సినిమాల్లో హరిహర వీరమల్లు ఘన విజయం అందుకోవాలని అలిపిరి శ్రీవారి పాదాల వద్ద కాయలు కొట్టి శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్ధించినట్టు తెలిపారు.

2



# ప్రతిరోజు విమాన సర్వీస్..
## కేంద్ర మంత్రికి ఎంపీ శబరి వినతి

తొలిఅడుగు అమరావతి : కర్నూలు జిల్లా, ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి రాష్ట్ర రాజధాని (అమరావతి) విజయవాడ కు ప్రతి రోజు విమాన సర్వీస్ ఏర్పాటు చేయాలని, విజయవాడకు వెళ్లే విమాన ప్రయాణికులకు అనువుగా సమయ మార్పులు చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

3



## ఆ జీవో ను నిలిపివేసిన రేవంత్ ... ఆదివాసీల సంబరాలు


2


తొలిఅడుగు హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కక్షపూరిత రాజకీయాలకు
## జగన్ బ్రాండ్ అంబాసిడర్


3

తొలిఅడుగు తిరుపతి : రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు కేవలం కక్షతో పలు అనుచిత పనులు చేసిన జగన్ మోహన్ రెడ్డి కక్ష పూరిత రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఇవాళ గూడూరు పర్యటనకు వెళ్తూ తిరుపతిలోని ఒక హోటల్ లో ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ... అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులు బయటపడుతుంటే కక్షపూరిత రాజకీయాలని వైసీపీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# ఉప రాష్ట్రపతి పదవికి
## జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా


2

తొలిఅడుగు, న్యూ డిల్లి : ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తనే రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి పంపించారు. . ఆరోగ్య కారణాల దృష్ట్యా వైద్యుల సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నానని రాజీనామా లేఖలో ఆయన పేర్కొన్నారు. తన పదవి కాలంలో తనకు తోడ్పాటు అందించిన రాష్ట్రపతికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించిన ప్రధాని, మంత్రులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు
# బీఆర్ఎస్ కసరత్తు

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీను అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తున్న మోసాలతో పాటు రేవంత్ ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు కేటీఆర్. రైతు ఆర్డినెన్స్ పేరుతో ఆడుతున్న డ్రామాలను ప్రజలకు విడమిర్చి చెప్పాలన్నారు. ఇంతేకాకుండా వివిధ రంగాలకు డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆయా రంగాలను మోసం చేసిన తీరును వివరించాలన్నారు. వృద్దులకు పెంచుతానన్న 4 వేల



బంధు ఇవ్వకుండా అన్నదాతలకు రేవంత్ సర్కార్ చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా వేధిస్తున్నా కూడా ఈ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనాన్ని తెలియచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి సాగునీటి నుంచి విద్యుత్ సరాఫరా దాకా అన్నదాతలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని చెప్పాలన్నారు. రేవంత్ ప్రభుత్వ చేతకానితనంతో పాలన అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్న సంగతిని చెప్పాలన్నారు. బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ సర్కార్ రూపాయల పెన్షన్ తో పాటు ఆడబిడ్డలకు నెలకు ఇస్తానన్న 2500 రూపాయలతో పాటు ఇతర హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న ద్రోహాలను విడమరిచి చెప్పాలన్నారు కేటీఆర్. అన్ని వర్గాల ప్రజల తరఫున గత 20 నెలల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ పైన భారత రాష్ట్ర సమితి చేస్తున్న ప్రజా పోరాటాలు, నిరసన కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేసేలా పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలను ఈ వారంలోనే ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరిగేలా చూడాలన్నారు.

## ఆ జీవో ను నిలిపివేసిన రేవంత్
# ఆదివాసీల సంబరాలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!

# హరిహర వీరమల్లు
## బ్లాక్ బస్టర్ హిట్ కావాలని కోరుతూ

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హీరో గా నటించిన హరిహర వీరమల్లు విజయం సాధించాలని జనసేన శ్రేణులు, అభిమానులు ఈరోజు సాయంత్రం అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ అయ్యాక విడుదల అవుతున్న తొలి చిత్రం హరిహర వీరమల్లు అని పేర్కొంటూ ఈ సినిమా ద్వారా గొప్ప మెసేజ్ ప్రజలకు పవన్ కళ్యాణ్ ఇవ్వనున్నారన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక సినిమాలు తగ్గించుకున్నప్పటికి పవన్ కళ్యాణ్ కు ఫ్యాన్స్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని అంటూహరిహర వీరమల్లు సినిమా భారీ సక్సెస్ సాధిస్తుందని చెప్పారు. పవన్ కళ్యాణ్ సినిమాల్లో హరిహర వీరమల్లు ఘన విజయం అందుకోవాలని అలిపిరి శ్రీవారి పాదాల వద్ద కాయలు కొట్టి శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్ధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కార్పొరేటర్లు సీకే రేవతి, దూది కుమారి, శైలజ, యాదవ కృష్ణా, దూది శివ, ఆకేపాటి సుభాషిణి, డాక్టర్ ఆకుల వనజ తదితరులు పాల్గొన్నారు.




# ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తనే రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కి పంపించారు. . ఆరోగ్య కారణాల దృష్ట్యా వైద్యుల సూచనల మేరకు ఈ




నిర్ణయం తీసుకున్నానని రాజీనామా లేఖలో ఆయన పేర్కొన్నారు. తన పదవి కాలంలో తనకు తోడ్పాటు అందించిన రాష్ట్రపతికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించిన ప్రధాని, మంత్రులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జగదీప్ ధన్కడ్ 2022 జులై 16 న ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

**రైతు కుటుంబంలో పుట్ట**

1951 మే 18న రాజస్థాన్‌లోని కితానా అనే మారుమూల గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబంలో జగదీప్ జన్మించారు. చిత్తోడ్ ఘఢ్ సైనిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్య అభ్యసించిన ఆయన.. జైపూర్ రాజస్థాన్ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. జనతాదళ్ తరపు నుంచి 9వ లోక్‌సభ ఎన్నికల్లో ఝుంఝును స్థానం నుంచి జగదీప్ ధన్ కర్ ఎంపీగా విజయం సాధించారు. 1993లో కిషన్ ఘడ్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2003లో ఆయన బీజేపీలో చేరారు. 2019లో కేంద్రం జగదీప్ ను బెంగాల్ గవర్నర్ గా నియమించింది.

**సుప్రీంకోర్టు లాయర్**

జగదీప్ ధన్ కర్ రాజస్థాన్ హైకోర్టు బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహించారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో మెంబర్‌గా వ్యవహరించారు. కొన్నాళ్ల పాటు సుప్రీం కోర్టులోనూ పని చేశారు



उपराष्ट्रपति, भारत गणराज्य
Vice-President, Republic of India

21.07.2025

Respected Rashtrapati ji,

To prioritise health care and abide by medical advice, I hereby resign as the Vice President of India, effective immediately, in accordance with Article 67(a) of the constitution.

I extend my deepest gratitude to Your Excellency - the Hon'ble President of India for her unwavering support and the soothing wonderful working relationship we maintained during my tenure.

I express my deep gratitude to the Hon'ble Prime Minister and the esteemed Council of Ministers. Prime Minister's cooperation and support have been invaluable, and I have learned much during my time in office.

The warmth, trust, and affection I have received from all the Hon'ble Members of Parliament would ever be cherished at and embedded in my memory.

I am deeply thankful for the invaluable experiences and insights I have gained as Vice President in our great democracy.

It has been a privilege and satisfaction to witness and partake in India's remarkable economic progress and unprecedented exponential development during this significant period. Serving in this transformative era of our nation's history has been a true honor.

As I leave this esteemed office, I am filled with pride in Bharat's global rise and phenomenal achievements and hold unwavering confidence in her brilliant future.

With the deepest respect and gratitude,

# శ్రీనివాస కాలనీ లో ఘనంగా బోనాలు
## కరుణించమ్మ అంటూ మొక్కులు తీర్చుకున్న భక్తులు

తొలి అడుగు షాద్ నగర్ :షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, శ్రీనివాస కాలనీలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 8వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జయప్రకాశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేళతాళాలతో, శోభాయాత్రలతో, మహిళలు బోనాలు ఎత్తి ఊరేగింపుగా సాగిన ఈ పండుగకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తొలి అడుగు న్యూస్ ప్రతినిధి బూర్గుల రమేష్ హాజరై, దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలసి పండుగ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. ఇలాంటి పండుగలను యువత తరాలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 8వార్డ్ ఇంచార్జి జయప్రకాష్ రాజు, వంశీ, మహిళా సంఘాలు, స్థానిక యువకులు, బస్తీ పెద్దలు, పార్టీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



తొలి అడుగు షాద్ నగర్ : రైల్లో నుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన హెచ్బీఎల్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది.. మృతుడి యొక్క వయసు సుమారు 25- 30 కలవు. తిమ్మాపూర్ స్టేషన్ మాస్టర్ ఉబేద్ ఫిర్యాదు మేరకు షాద్నగర్ రైల్వే పోలీస్ సంఘటన స్థలం కి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఎడమ చేతి పైన ఆంటోనియా అని పచ్చబొట్టు కలదు, కుడి చేతికి బ్లాక్ కలర్ లబ్బర్ బ్యాండేజ్ కలవు, ముత్తిడికి ఉంగరాల జుట్టు కలదు, పరిశీలించి చూడగా ఒరిస్సా లేదా బిఆర్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా పైకి తెలుస్తుంది. మ ృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి లో మార్చరీలో భద్రపరచడం జరిగింది. మృతుడి యొక్క వివరాలు తెలిస్తే షాద్నగర్ రైల్వే పోలీసులను సంప్రదించండి.. సెల్ : 9848090426

# ప్రతిరోజు విమాన సర్వీస్.. కేంద్ర మంత్రికి ఎంపీ శబరి వినతి

మొదటి పేజి తరువాయి

సోమవారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రజల ఆకాంక్ష మేరకు దేశంలోనే బ్రిటిష్ పాలకులపై తొలి తిరుగుబాటు నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ఓర్వకల్లు (కర్నూలు ) ఎయిర్‌పోర్ట్ కు పెట్టాలని, అలాగే నైట్ ల్యాండింగ్ సదుపాయం కల్పించాలని, ఓర్వకల్లు (కర్నూలు ) నుంచి విజయవాడ డైలీ విమాన సర్వీస్ ఏర్పాటు చేయాలని, విజయవాడ విమానానికి ప్రయాణికులకు అనువుగా సమయ మార్పు చేయాలని, కొత్త మార్గం చెన్నై – తిరుపతి – ఓర్వకల్లు (కర్నూలు ) (సోమవారం నుంచి శుక్రవారం ) చెన్నై విమాన సర్వీస్ కొనసాగించాలని కేంద్ర ఫౌర విమానాయ శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు వివరించడం జరిగిందని, అన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.



# నకిలీ ఆర్.సీలు తయారు చేస్తున్న ముఠా అరెస్టు

నంద్యాలకు చెందిన షేక్ సుబాన్, షేక్ షాపీర్, డీ. సుధీర్ బాబు, కర్నూలుకు చెందిన పెనుగొండ సూరప్ప నకిలీ ఆర్.సీలు తయారు చేస్తూ పోలీసులకు దొరికిపోయారు.కొన్నిరోజులు క్రితం ద్విచక్రవాహానాల రికవరీ కేసులో ఓవాహానానికి సంబందించిన ఆర్.సీ నకిలీదిగా గుర్తించడంతో పోలీసులు ధర్యాప్తు చేసి ముఠా సభ్యులను గుర్తించినట్లు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు.

నిందితులు దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దిల్లి, కేరళ, కర్ణాటక, ఓరిస్సా, గుజారాత్,పంజాబ్.హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ఆర్.టీ.ఓ బ్రోకర్ల ద్వారా నకిలీ ఆర్.సీలు తయారు చేసే వారని డిఎస్పీ తెలిపారు. వీరు నకిలీ ఆర్.సీ లతో పాటు పోలీసు ఎన్.ఓ.సీ సర్టిఫికేట్లు, ఐటీఐ సర్టిఫికేట్లు తయారు చేసినట్లు గుర్తించారు. వీరిని అరెస్టు చేసి వారి నుంచి రెండు కార్లు, నకిలీ ఆర్.సీలు, సర్టిఫికేట్లు స్వాధీనం చేసుకున్నామని కర్నూల్ డీఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్ వెల్లడించారు





# కక్షపూరిత రాజకీయాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్

మొదట పేజి తరువాయి

తొలిఅడుగు తిరుపతి : వాస్తవానికి ప్రజావేదిక ను కూల్చింది కక్షపూరితంగా కాదా.. చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసింది కక్షపూరితంగా కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు వ్యక్తిగత కక్షలకు వ్యతిరేకమని, కక్ష సాధింపులు లేని ప్రభుత్వం కాబట్టే ప్రజలు తమను గెలిపించారన్నారు. నాడు కక్షపూరిత రాజకీయాలు మొదలు పెట్టిన జగన్ కు నేడు అన్ని కక్ష పూరితంగానే కనిపించడంలో ఆశ్చర్యం లేదన్నారు. ఎన్నికలకు ముందు నుంచి తాము లిక్కర్, శాండ్, ల్యాండ్ మాఫియాతో ప్రజల్ని దోచుకుంటున్నారని చెబుతూనే వచ్చామని, నాడు దోపిడీ చేసి, దేశ విదేశాల్లో దాచుకున్నదే నేడు పత్రికల్లో వెలుగులోకి వస్తున్నాయన్నారు.

దేశంలో ఎక్కడైనా డిజిటల్ చెల్లింపులు లేని ప్రభుత్వ వ్యవస్థ ఉందా.. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థల్లో.. నగదు చెల్లింపులు జరుగుతాయా అనే ప్రశ్నలకు వైసీపీ వారే సమాధానం చెప్పాలన్నారు. అయినా మద్యం కుంభకోణంలో జరిగిన దోపిడీ బయటపెడ్తున్నది చంద్రబాబు, తెలుగుదేశం నాయకులు కాదని, సమగ్రంగా విచారించి దర్యాప్తు చేస్తున్న అధికారిక వ్యవస్థ అని చెబుతూ మద్యం కుంభకోణంలో అసలు నిందితులు ఎవరనేది త్వరలో వెలుగులోకి వస్తుందన్నారు. అధికారంలోకి వస్తుంటారు.. పోతుంటారు.. కానీ దర్యాప్తు సంస్థలు, వ్యవస్థలు.. తన పని తాను చేసుకుంటూ పోతాయని, ఈ దోపిడీలో భాగస్వాములైన వారికి శిక్ష తప్పదని, రూ.4 వేల కోట్ల దోపిడీ సొమ్ము ఎక్కడికి పోయాయి.. ఎవరికి చేరాయి.. అనేది కూడా బయటకు వస్తాయన్నారు. మద్యం కుంభకోణంకు సంబంధించి ఛార్జ్ సీట్ లో జగన్మోహన్ రెడ్డి పేరు ఉందని, విచారణ జరుగుతున్న అంశంపై అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ విచారణ కొన సాగుతున్న సమయంలో మంత్రిగా తాను స్పందించలేనని అంటూ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు.

రెడ్ బుక్ గురించి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో తప్పులు చేసిన వారి వివరాలు రెడ్ బుక్ లో ఉంటాయని, తప్పులకు పాల్పడిన వారిపై మాత్రమే చర్యలు ఉంటాయని అంటూ నాడు.. తప్పు చేసిన వారికి మాత్రమే నేడు రెడ్ బుక్ భయం పట్టుకుందన్నారు. మూడేళ్లలో ప్రభుత్వం పడిపోతుందని జగన్ అన్న మాటల పై స్పందిస్తూ--- ఆ మాట చెప్పడానికి జగన్మోహన్ రెడ్డి ఎవరు.. ప్రజలు అనుకుంటే పడగొడతారు.. అవసరమైతే గెలిపిస్తారని, ఇంకా ఏడాది కూడా పూర్తి కాకుండానే అప్పుడే అధికారంపై అంత తొందరెందుకు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆర్కే రోజా వ్యాఖ్యలపై మంత్రి మాట్లాడుతూ.. ఒక మహిళను విమర్శించడం మేము సమర్థించబోమని అంటూ గతంలో రోజా అధికారంలో మంత్రిగా ఉండగా ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబాల గురించి ఏ భాషలో మాట్లాడారో కూడా గుర్తుంచుకోవాలని, ఆ మాటలు గుర్తొస్తే నాటి బాధితులకు కూడా బాధ కలుగుతుంది కదా అన్నారు.

తమ శాఖ గురించి మాట్లాడుతూ.. గతంలో ఆర్ అండ్ బీ శాఖ తల ఎత్తుకు తిరిగేదని, గత ఐదేళ్ల పాలనలో ఆర్ అండ్ బీ సేకరణ పూర్తిగా నిర్వీర్యం చేశారని అంటూ వైసీపీ ప్రభుత్వంలో 25వేల కి.మీ మేర గోతులు పడితే రూ.1200 కోట్లతో ఏడాది కాలంలోనే గుంతల రహితంగా తీర్చిదిద్దిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదన్నారు. గతంలో ఆర్ అండ్ బీ కాంట్రాక్టర్లు తల ఎత్తుకొని తిరిగే వారని, వైసీపీ ప్రభుత్వంలో వారు చేసిన బిల్లులు రాక ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఆరోపిస్తూ వైసీపీ హయాంలో చేసిన అప్పులు రూ.2500 కోట్లు తీర్చిన ఘనత కూడా తమ కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొంటూ రాష్ట్రంలో త్వరలో కొత్త రోడ్ల నిర్మాణానికి డీపీ ఆర్ లు తయారు చేస్తున్నామన్నారు.



# మీకు నచ్చితే బాక్సాఫీస్ బద్దలు కొట్టేయండి : ప్రేక్షకులకు పవన్ కల్యాణ్ పిలుపు

హైదరాబాద్: రికార్డులు కోసం తానెప్పుడూ సినిమాలు చేయలేదని, సగటు మనిషిగా బతుకు దామన్న ఆలోచన తప్ప తనకేమీ కోరికలూ లేవని అగ్ర కథానాయకుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.పవన్ కథానాయకుడిగా నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయిక. ఏఎం రత్నం నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీఈ నెల 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదికలో నేడు జరిగిన ప్రీ-రిలీజ్ వేడుకలో పవర్ స్టార్ మాట్లాడుతూ,.. "ఉదయం ఏఎం రత్నం గురించి మాట్లాడాను, ఇప్పుడు అభిమానుల గురించి మాట్లాడుతాను" అంటూ మొదలుపెట్టిన ఆయన, "తాను పడుతూ లేస్తూ ఉన్నానంటే దానికి కారణం అభిమానులే" అని, "పడినప్పుడు ఓదార్చి, లేచినప్పుడు అభినందిస్తూ తనకు అండగా నిలబడ్డారు" అని చెప్పుకొచ్చారు.నేను రాజకీయాల్లోకి వచ్చాక మంచి స్నేహితుడిని సంపాదించుకున్నా. ఆయనే కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే. కర్ణాటక నుంచి ఈ కార్యక్రమానికి వచ్చినందుకు ధన్యవాదాలు. 'భీమ్లా నాయక్' విడుదలైనప్పుడు అందరి సినిమాల టికెట్‌లు రూ.100ల్లో ఉంటే.. పవన్ సినిమా టికెట్‌ను రూ.10, రూ.15 చేశారు. నేను ఒకటే చెప్పాను. 'మనల్ని ఎవడ్రా ఆపేది'. ఇది డబ్బు కోసమో.. రికార్డులు కోసమో కాదు.. ఇది ధైర్యం కోసం.. సాహసం కోసం.. న్యాయం కోసం నిలబడ్డాం. పవన్‌కల్యాణ్ ఎప్పుడూ రికార్డుల కోసం ప్రయత్నం చేయలేదు. సగటు మనిషిగా బతుకు దామన్న ఆలోచన తప్ప నేనేమీ కోరుకోలేదు. నేను ఇక్కడ ఈ స్థాయిలో నిలబడినా, రాజకీయాల్లో పడి లేచినా, కారణం మీరే (అభిమానులు). నా దగ్గర ఆయుధాల్లేవు, గూండాలు లేరు. గుండెల్లో అభిమానులే ఉన్నారు" అని పేర్కొన్నారు. సినిమా గురించి చెబుతూ, కోహినూర్ గురించి ఈ కథ చెప్పగానే చాలా ఇంట్రెస్టింగ్ అనిపించింది. అందుకే క్రిష్ చెప్పిన వెంటనే సినిమా చేశాం. ఈ సినిమా మేకింగ్ ప్రాసెస్‌లో చాలా నలిగిపోయాం. ఇంత నలిగిన తర్వాత ఈ సినిమా ఎన్ని రికార్డులు చేస్తుందంటే నేను చెప్పలేను. ఎందుకంటే ఎంత కలెక్షన్ చేస్తుందన్నా నేను చెప్పలేను. నేను ఈ రోజుకి చెబుతున్నాను, సినిమా కోసం మా బెస్ట్ ఎఫర్ట్ పెట్టాం. మీరు అంటారు కదా, డాన్సులు చేయరని, అందుకే మీ కోసం కాలు కదిలించి డాన్సులు కూడా చేశాను.

**క్లైమాక్స్ పార్ట్ నేనే కొరియోగ్రఫీ నేనే చేశా..**

ఫైట్ చేసి చాలా కాలం అయింది కానీ ఫైట్స్ కూడా కష్టపడి చేశాను. ఈ 18 నిమిషాల క్లైమాక్స్ పార్ట్ నేనే కొరియోగ్రఫీ చేశాను. ఎందుకంటే మీ ధర్మానికి నీవు టాక్స్ కట్టాలంటే ఎదురు తిరిగే పరిస్థితి, అదే క్లైమాక్స్. ఇదేంటంటే, ఆ టైంలో సగటు భారతీయుడు నలిగిన దాన్ని ఈ సినిమా రిఫ్లెక్ట్ చేస్తుంది. ఇందులో దాయాల్సిందేమీ లేదు, సస్పెన్స్ మెయింటైన్ చేయాల్సిన అవసరం అంతకన్నా లేదు. అభిమానులారా, మీరే నా బలం. నేను కష్టాల్లో ఉన్నా, ఓటమిలో ఉన్నా, ఎక్కడ ఉన్నా, అన్నా, మేము మీకు ఉన్నామని చెప్పిన వాళ్లు మీరు. మనల్ని ఎవడ్రా ఆపేది అని నేనంటే, మనల్ని ఎవడన్నా ఆపేదని ముందుకు వచ్చారు. మీకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా, ఈ గుండె ఎవరి కోసం కొట్టుకోదు, మీ కోసమే కొట్టుకుంటుంది, మీ కష్టాల కోసం కొట్టుకుంటుంది. మళ్లీ విశాఖపట్నంలో కలుసుకుందాం అంటూ ఆయన కామెంట్ చేశారు.

**రీమేక్ ల గురించి చెబుతూ---**

రీమేక్ సినిమాల గురించి ప్రస్తావిస్తూ, "ఎక్కువగా రీమేక్ చేస్తానని తిడతారు. కానీ ఏం చేయమంటారు, నా వెంట పెద్ద దర్శకులు లేరు" అని ఆయన అన్నారు. . నాకు ప్రధానమంత్రి గారి దగ్గర నుంచి అందరూ తెలుసు, కానీ దానివల్ల డబ్బులు రావు. డబ్బులు రావాలంటే సినిమా చేయాలి. కింద నుంచి వచ్చిన వాళ్లం నా వెంట పెద్ద దర్శకులు లేరు" అంటూ పవన్ కళ్యాణ్ మాట్లాడుతుండగా, "ఓ జీ ఓ జీ" అంటూ ఓ జీ నామస్మరణ చేయడం మొదలుపెట్టారు అభిమానులు. దీంతో కల్పించుకున్న పవన్ కళ్యాణ్, "ఓజీ వస్తుంది, ఇది వీర" అని అనడంతో మళ్లీ వీర నామస్మరణ మొదలుపెట్టారు. "నన్ను అందరూ కూడా వీడితో ఈ రీమేక్ చేస్తే పని అయిపోతుంది, డబ్బులు వస్తాయి, వీడితో రీమేక్ చేస్తే డబ్బులు వస్తాయి అని అనుకునేవాళ్లు.


ఎప్పుడూ రీమేక్ తీస్తామని తిడతారు, మరి తీయకపోతే నా పార్టీని ఎవరు నడుపుతారు? కొత్త కథలు తీస్తే ఎప్పుడో వెళ్లిపోతారు. నా భార్యని, పిల్లల్ని ఎవరు పోషిస్తారు? నేనే పోషించుకోవాలి. వాళ్లకి డబ్బులు కావాలి, పార్టీని నడపాలి. వీటన్నిటికీ రీమేక్ అనేది నాకు ఈజీ దారి అయింది. నేను కొత్త సినిమాలు చేయలేక కాదు, వేరే దారి లేక. నాకు దేశం పిచ్చి, సమాజం పిచ్చి, సినిమా మీద ఉన్న పిచ్చి. అలాంటి నేను ఒక మంచి సినిమా రావాలని కోరుకుంటే, అది ఏఎం రత్నం గారి ద్వారా వచ్చింది.

# జాగో.. జాగోరే జాగో..!

- పుట్టిన ఊరికి పుట్టెడు సేవలు..
- తాజాగా స్వగ్రామానికి సోలార్ వెలుగులు..
- వెలిగిపోతున్న శ్రీరంగాపూర్, సోమవారం పాడు సొంత
- ఖర్చులతో ముందడుగు వేసిన కాంగ్రెస్ నేత సయ్యద్ సాధిక్



తొలి అడుగు షాద్ నగర్ :జాగో జాగోరే జాగో.. అంటూ పల్లెను మేలుకొలుపుతూ.. తనకున్న దానిలో ఎంతో కొంత పుట్టిన పల్లె కోసం ఖర్చు పెడుతూ ముందుకు సాగుతున్న ఈ నేత ఈసారి పల్లెకు కొత్త వెలుగులు తెచ్చాడు.. సోలార్ వెలుగులతో పల్లె సీమను కళకళలాడించాడు.. కాంగ్రెస్ సీనియర్ నేత సయ్యద్ సాధిక్ ఆదర్శం ఇది. తన సేవా కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతానికి సేవలు చేస్తున్న ఈ సీనియర్ కాంగ్రెస్ నేత తాను పుట్టి పెరిగిన గ్రామాలైన శ్రీరంగాపూర్, సోమవారం పాడు గ్రామాలకు సోలార్ వెలుగులు తీసుకువచ్చాడు. గ్రామాల్లో ఉన్న ప్రార్థనా మందిరాల తోపాటు, ప్రతి వీధిలోను విద్యుత్ బల్బులను ఏర్పాటు చేశారు. గతంలో విద్యుత్



సదుపాయం ఉన్నప్పటికీ అవి తరచూ పాడైపోవడం, గ్రామం అంధకారంలో ఉండడం చూడలేక ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం రెండు గ్రామాలు కూడా విద్యుత్ వెలుగులతో కళకళలాడుతుండడం విశేషం. సయ్యద్ సాధిక్ చేపట్టిన ఈ కార్యక్రమం ఆయా గ్రామాల ప్రజల ప్రశంసలు అందుకుంటుంది. ప్రతి ఒక్కరూ ఆయనకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. సేవలు అవసరం సయ్యద్ సాధిక్గ్రామీణ ప్రాంతాలు నిత్యం సమస్యల్లో కొట్టుమిట్టాడుతుంటాయని, ప్రతి పనికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా ఉన్నవారు ఎంతోకొంత సేవల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సయ్యద్ సాధిక్ అంటున్నారు. గతంలో కూడా తాను గ్రామీణ సమస్యలపై దృష్టి పెట్టానని, భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పల్లె సీమలు దేశానికి పట్టుకొమ్మలని గుర్తించి ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల దిశగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలలో ఎంతో సంతృప్తి ఉంటుందని, అది గుర్తించి యువత ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ఈ సేవలు తన పేరు కోసం చేయడం లేదని, గ్రామానికి ఎంతో కొంత మేలు చేయగలిగాననే సంతృప్తి కోసం చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు..

## ఘనంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్
# పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలు

తొలిఅడుగు జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధాశ్రమంలో సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలు జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానం కార్యకర్తగా మొదలుకొని ప్రజాసేవకై మండల ప్రజా పరిషత్ సభ్యురాలుగా ఎన్నికై ప్రజలకు సేవలు అందించి నేడు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కాంగ్రెస్ పార్టీకి వారందించిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర తెలంగాణలోనే రెండో అతిపెద్ద పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గా నియమితులై రైతు రైతు సోదరుల సేవలో నిరంతరం అందుబాటులో ఉంటూ వారి వారి సమస్యల పరిష్కారానికై అనునిత్యం శ్రమిస్తున్న పుల్లూరి స్వప్న సదానందం లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు రానున్న రోజుల్లో మరెన్నో జరుపుకోవాలని మరియు ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయినా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు లకు ఈ సందర్భంగా అంబాల రాజు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# సమాజానికి ఉపయోగపడదాం
# సేవా సంకల్ప్ 14వ వార్షికోత్సవ ఇన్స్టలేషన్

తొలి అడుగు షాద్ నగర్ : లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ 14వ వార్షికోత్సవ ఇన్స్టలేషన్ ప్రోగ్రాంను స్థానిక కేకేఆర్ కన్వెన్షన్ హాల్ షాద్ నగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా లయన్ రవి కుమార్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ లయన్ రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టారు. అదేవిదంగా క్లబ్ సెక్రటరీగా లయన్ విజేందర్ రెడ్డి, ట్రెజరర్ గా లయన్ శ్రీ రామ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా లయన్ లింగారెడ్డి మరియు ఇతర లయన్ సభ్యులందరు కూడ ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిదంగా నూతన సభ్యులను వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ శశికాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నూతన కార్యవర్గం సమాజానికి ఉపయోగ పడే ఎన్నో కార్యక్రమాలు చెయ్యాలి అని ఆశీర్వదించారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో అతిథులుగా డిస్ట్రిక్ట్ కాబినెట్ సభ్యులు లయన్ శరత్ చంద్రబాబు లయన్ ఎంవిఎస్ రంగయ్య, రీజియన్ చైర్మన్ లయన్ మనోహర్ రెడ్డి, లయన్ రాజు, ప్రోగ్రాం చైర్మన్ లయన్ అమరేందర్ రెడ్డి, కో చైర్మన్ డాక్టర్ శివానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ అఫ్ సెర్మనీగా లయన్ మదన్ మోహన్ రెడ్డి, లయన్ శివ నాగయ్య నిర్వహించారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అధికారులు పాల్గొన్నారనీ లయన్స్ క్లబ్ అఫ్ సేవా సంకల్ప్ సెక్రటరీ లయన్స్ విజేందర్ రెడ్డి తెలిపారు..





# డేంజర్ బ్రిడ్జి

- పొంచి ఉన్న ప్రమాదం...
- పట్టించుకోని అధికారులు..
- క్షణం క్షణం భయం భయం..
- వానకాలం పదిలం...వంతెన శిథీలం..
- శిథిలావస్థకు చేరుకున్న వంతెన..
- కనీస మరమ్మత్తులకు నోచుకొని వైనం..
- ఈ బ్రిడ్జ్ ఆర్ అండ్ బి అధికారి కంటపడేన.. అధికారి కనికరించేన..
- ఎప్పుడు కూలిపోతుందినని భయం గుప్పిట్లో ప్రయాణం..
- కొత్త వంతెన నిర్మించాలని బూర్గుల గ్రామస్థులు అభ్యర్ధన

తొలిఅడుగు షాద్ నగర్ : ప్రధాన రహదారులు గ్రామాల్లో లింకు రోడ్లతో పురాతన కాలం నాటి వంతెన శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు..దీనిపై నుండి వెళ్తుంటే ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్న పరిస్థితి రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో నెలకొంది. నిత్యం రద్దిగా ఉండే ఈ వంతెనపై వాహనాలు వెళ్లడంతో షాద్ నగర్ నుండి బూర్గుల



వయా హేమాజీపూర్ గ్రామం వరకు ఆర్టీసీ బస్సులు నిత్యం యాణిస్తుంటాయి. అలాగే ప్రైవేట్ స్కూల్లో బస్సులు ద్విచక్ర వాహనాల పెద్ద పెద్ద వాహనాల కూడా అధిక సంఖ్యలో ఈ వంతెన పై రాకపోకలు కోనసాగిస్తుంటాయి. గత సంవత్సరంలో ఏడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు బ్రిడ్జ్ సగం కూలిపోయి ఒక వైపు ఒరిగి ఉంది..మరియు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఇది ఏ



క్షణంలో కూలి పోతుందో అని గ్రామస్థులు మరియు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్య పై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఈ వంతెన వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.. ఈ వంతెన ఇప్పటికే సగం విరిగినప్పటికీ పునర్నిర్మాణం నిర్మించే చర్యలు మాత్రం శూన్యం.. ఈ ప్రధాన రహదారిలో వాహనాలు రాకపోకలకు ప్రమాద స్థితి నెలకొనే ప్రమాదం ఉందని ఆయా గ్రామల ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది కనుక కూలిపోతే ప్రాణ నష్టం జరిగే పరిస్థితి నెలకొని ఉంది. కావున ఆయా గ్రామాల ప్రజలకు రోడ్డు మార్గం సరిగ్గ లేక చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.ఆయా గ్రామాల ప్రజలకు ఈ రోడ్డే ప్రధాన రోడ్డఈ రోడ్డు తప్ప వెళ్ళడానికి వేరే మార్గం మాత్రం లేదు.. ఈ రోడ్డుపై రాత్రి సమయాల్లో కూడా ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు.ఏళ్ళ నాటి క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకొని రహదారిలో వెళ్లే వాహనాలకు రాకపోకలకు ప్రమాద కరంగా మారిందని ఈ బ్రిడ్జ్ సగం కూలిపోగా మిగిలిన సగ భాగం కూలెందుకు సిద్ధంగా ఉందని అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి వంతెన నిర్మాణ తక్షణ చర్యలు చేపట్టాలని బూర్గుల గ్రామ ప్రజలు మరియు వాహన దారులు పరిసర గ్రామల ప్రజలు కోరుతున్నారు.

### కూలిపోకముందే నిర్మించండి...

వంతెన శిథిలావస్థకు చేరిందని, వంతెన నిర్మించాలని పలు మార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేశాం. కూలిపోక ముందే వంతెన నిర్మించాలి.ఈ వంతెన పై బూర్గుల నుండి హేమజీపూర్ వరకు ప్రయాణాలు కొనసాగించే వారి యోగ క్షేమల దృశ్య అలోచించి ప్రస్తుతం వర్షాకాలం కాబ్బట్టి సమస్య సత్వరా పరిష్కారానికి అధికారులు కృషి చేయాలనీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తే జరగబోయే ప్రమాద తీవ్రత అంచనా వేయడం కష్ట తరం కావున కుంగిన వంతెన సమస్య పరిష్కారానికి కృషి చేయాలనీ ఆశిస్తున్నాం..



### కొత్త బ్రిడ్జ్ నిర్మించండి.. మామోర ఆలకించండి మహా ప్రభు ...

రోజులు వారీగా రద్దిగా పెద్ద పెద్ద వాహనాలు తిరిగే వంతెన కుంగి పోయి ప్రమాదం పొంచి ఉంది...నిత్యం బూర్గుల నుండి హేమజీపూర్ వరకు ఆర్టీసీ బస్సు ప్రయాణించడం చదువుకోసమని చిన్న పిల్లలు విద్యను అభ్యసించే ఈ ప్రయాణం లో వంతెన పరిస్థితి ఇలా మారిపోవడంతో జరగరాని నష్టం జరిగితే ఎవరిదీ బాధ్యత అంటూ ఈ సమస్యను పరీక్షించి నూతన బ్రిడ్జ్ నిర్మించాలని గ్రామస్తుడు సంబంధిత శాఖ కు విజ్ఞప్తి చేశాడు..



### గూడూరు మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ నాయక్ తండ్రి మేఘనాథ్
# మృతిపట్ల సంతాపం..

తొలి అడుగు షాద్ నగర్ :షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండల గూడూరు మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ నాయక్ తండ్రి మేఘనాథ్ అనారోగ్యంతో మృతిచెందిన కారణంగా రాగ్యతండాలోని లక్ష్మణ్ నాయక్ నివాసానికి వెళ్లి మేఘనాథ్ భౌతిక కయానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ,మాజీ ఎంపిపి మధుసూదన్ రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ సత్తయ్య, మక్తగూడ మాజీ సర్పంచ్ కట్న రాజు, మల్లాపూర్ మాజీసర్పంచ్ రవి నాయక్, అయోధ్య పూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్లు శ్రీను, అమృనాయక్,నాయకులు మధుసూదన్ రావు, దర్శన్, వాజీద్ అలీ, సురేష్, పాండు, లోబ్యానాయక్, దశరథ్ నాయక్, శివా చారి, లింగం గౌడ్, రాజు గౌడ్, జ్ఞానేశ్వర్, మోహన్, శంకర్ నాయక్, దయానంద్ రెడ్డి, జైందర్ రెడ్డి తదితరులు మేఘనాథ్ మృతికి సంతాపం తెలియజేశారు..



# విద్యార్థి ఉరేసుకొని బాలన్మరణం

తొలి అడుగు చిన్నకోదూరు : మండల కేంద్రంలో విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్య పడిన సంఘటన సోమవారం జరిగింది స్థానిక వివరాల ప్రకారం ఎల్లమ్మ జాల్ గ్రామానికి చెందిన దానబోయిన రాజు లక్ష్మిలు వ్యవసాయం చేసుకుంటూ చిన్నకోదూరులో న ఉంటున్నారు వీరికి ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నాడు పెద్ద కూతురు ప్రైవేట్ జాబ్ చేస్తున్నది రెండో కూతురు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు తల్లిదండ్రులు పొలం వద్దకు వెళ్ళగానే అఖిల ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది ఆత్మహత్య గల కారణాలు తెలియవలసి ఉన్నది.



# ఆటో కార్మికులు సమస్యల పై ప్రభుత్వం స్పందించాలి

తొలిఅడుగు మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లొ బి అయోధ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆటో కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ అధైర్య పడకండి మీకు మేము అండగా ఉంటాం త్వరలో ఆటో కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేద్దామని ఇది మన ఊరు సమస్య కాదని రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్య అని దీని పరిష్కారం కోసం కృషి చేద్దామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి అయోధ్య అన్నారు. సోమవారం నాడు మణుగూరు సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఆటో యూనియన్ మణుగూరు సురక్ష బస్టాండ్ అడ్డా, సమ్మక్క సారక్క టాటా మ్యాజిక్, బయ్యారం, జానంపేట, పినపాక అడ్డాలకు సంబంధించిన ఆటో కార్మికులు పెద్ద ఎత్తున సిపిఐ కార్యాలయానికి చేరుకొని ఆటో కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను బాధలను వారికి వివరించారు. ఈ సమావేశం కు వీరచారి అధ్యక్షత వహించారు.ప్రధానంగా మహా లక్ష్మీ పథకం వలన ఆటో కార్మికుల పరిస్థితి రోడ్డున పడ్డామని, రోజుకు కనీసం 200 కూడా గిట్టుబాటు కావడం లేదని, ఫైనాన్స్ ల ద్వారా ఆటోలు కొనుక్కున్నామని అవి కట్టలేక ఇండ్లు పోషించుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేస్తున్నప్పటికీ ఆటో కార్మికుల జీవన విధానం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని, రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఉందని, మాకు కూడా ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ అమలు చేయాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బి.అయోధ్య మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలు మణుగూరు సమస్య కాదని ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యని ఈ కార్మికుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించేలా రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంతో మాట్లాడి కార్మికుల న్యాయం జరిగేలా చూద్దామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేసేలా ఏర్పాటు చేస్తామని, కొత్తగా బస్సులు వేయకుండా అధికారులతో మాట్లాడతామని, కొత్త బస్సులు వేయడం వలన ఆటోల పరిస్థితి ఇంకా అగమ్య గోచరంగా మారిందని, కావున కొత్త బస్సులు రాకుండా అధికారులతో మాట్లాడి చేద్దామని మీరు అధైర్యంగా ఉండకండి మీకు అండగా మేమున్నామని వారికి ధైర్యం చెప్పారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేద్దామని సమిష్టిగా అందరం కలిసి మెలిసి ముందుకు వెళ్దామని వారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మణుగూరు పట్టణ, మండల కార్యదర్శి లు దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, ఏఐటియుసి మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ లు, సురక్ష బస్టాండ్ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కిర్ల ప్రసాద్, లాలు, సమ్మక సారక్క టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, తిప్పర్తి వీరాచారి, సిరి గద్దెసతీష్, బయ్యారం అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ జి.భాస్కర్, జానంపేట అధ్యక్ష కార్యదర్శులు జి రామకృష్ణ, అశోక్, పినపాక మండల అధ్యక్షుడు జి లింగమల్లు, కార్యదర్శి ఎస్ డి సాదిక్, మరియు పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# ఇల్లందకుంటలో మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

తొలిఅడుగు ఇల్లందుకుంట : ఇల్లంధకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక అర్చనలు చేపించి వారు ఆయురారోగ్యాలతో మరియు మరెన్నో పదవులు పొందాలని పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే గారు కర్ణాటక రాష్ట్రంలో ఎమ్మెల్యే స్థాయి నుంచి ఒక ఎంపీగా ఒక రాజ్యసభ సభ్యుడిగా మరియు ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షునిగా తన ప్రయాణం సాగిందని కాంగ్రెస్ పార్టీ ఒక దళితుడిని ప్రతిష్టాత్మకమైన హోదాలలో నియమింపచేయడం జరిగింది అని వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడే పార్టీ అని తెలియజేస్తూ అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలు మరియు ప్రజలకు అందిస్తున్న పథకాలు అన్నీ కూడా పేద ప్రజలకి బడుగు బలహీన వర్గాల ప్రజలకి లబ్ధి చెందే విధంగా ముందుకు వెళుతుంది యావత్ భారత దేశంలోనే కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ నాయకత్వంలో దళితులకు బహుజన వర్గాలకు న్యాయం చేసే విధంగా ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకి మరియు రైతులకి మరియు విద్యార్థులకు, యువతకు ప్రతి ఒక్క పౌరునికి లబ్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం హర్షనీయంగా పేర్కొంటూ భావితరాలకు కూడా ఇంకా మరెన్నో సేవలు చేసేలా నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది మల్లికార్జున ఖర్గే గారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడు కాంగ్రెస్ పార్టీ కి నాయకులు, కార్యకర్తలు సైనికులుగా వర్ణిస్తూ వారిని రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత నాదే అని ఖర్గే గారని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో:- గూడపు సారంగపాణి, ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, మంకు అయిలయ్య, మోత్కూరి శ్రీనివాస్, మురహరి రాజు, దాంసాని తిరుపతి, మూడెత్తుల మల్లేష్, గురుకుంట్ల స్వామి, మ్యాడద తిరుపతి రెడ్డి, భోగం సాయి బొమ్మ శ్రీనివాస్, మారేపల్లి వంశీ, గూడెపు ఓదెలు, రాజబాబు, రెడ్డి సారంగం, పుట్ట రాజు ,ఎండి లాల్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

తొలిఅడుగు మణుగూరు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నిరుద్యోగ యువతకు చేయూత అందించాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయకుండా తుంగలో తొక్కిందని బిఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు గద్దల రామకృష్ణ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పథకం ద్వారా మండలంలోని నిరుద్యోగ యువకులకు ఆర్థిక సహాయం అందిస్తారన్న ఉద్దేశంతో మండలం లో సుమారు 2 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం అనాలోచిత పథకాలను పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లె ప్రయత్నం చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా పెట్టిన ఈ పథకాన్ని నమ్ముకుని అర్హులైన వారు పథకాన్ని పొందేందుకు ఆన్లైన్లో వందలాది రూపాయలు వెచ్చించి దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఈ పథకం ఇవ్వకపోవడం ముమ్మాటికీ నిరుద్యోగులను మోసం చేయడమే అని సందర్భంగా అయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని వీలైనంత తొందర్లో లబ్ధిదారుల ఎంపిక చేపట్టి యూనిట్లను మంజూరు చేయకపోతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో యువత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. వెంటనే పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందులాల్, మామిడాల శివయ్య, కాలువ సంసోను. మేకల భాస్కర్, మురికిపూడి అశోక్ పాల్గొన్నారు.





## ఈనెల 31 న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా

జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి, పని గంటల పెంపు ఆలోచన విరమించుకోవాలి

తొలిఅడుగు మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలని, పని గంటల పెంపును విరమించుకోవాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం టి యు సి ఐ రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా ఈ నెల 31న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. సోమవారం వంద పడకల హాస్పిటల్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికుల వేతనాలు పెంచలేదని, వారి సమస్యలను పరిష్కరించలేదని మేము అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా అన్ని రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని, వారి వేతనాలు పెంచలేదని, కార్మిక శాఖ మంత్రిని నియమించడంలో కూడా నిర్లక్ష్యం చేశారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని రంగాల కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి వేతనాలు పెంచాలని, వారి సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, పని గంటల పెంపు ఆలోచనను విరమించుకోవాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సమావేశంలో హాస్పిటల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా తాత్కాలిక రహదారి

తొలిఅడుగు జనగామ : ప్రమాదకరంగా తాత్కాలిక రహదారి జనగామ మండలం గానుగ పహాడ్లో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రోడ్డు వర్షానికి ప్రమాదకరంగా మారింది. వరద ఉద్ధృతికి మట్టి రోడ్డు ఒకవైపు కుంగి పోవడంతో మరోవైపు కొట్టుకుపోతోంది. దీంతో ఆ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు ఎప్పుడు ఏం ప్రమాదం సంభవిస్తుందోనని భయపడుతూ రోడ్డు దాటుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



## శాకాంబరీ దేవి గా అమ్మవారి దర్శనం

తొలిఅడుగు : శాకాంబరీ దేవి గా అమ్మవారి దర్శనం..జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు శాకాంబరీ దేవి అలంకారణ లో భక్తులకు దర్శనమిచ్చారు.ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం మహిళ భక్తులు, అర్చకులు గంగు సాంబమూర్తి, రామశాస్త్రి అయ్య శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారిని వివిధ రకాల పూలు, పండ్లు, కూరగాయల తో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది.రామిని అనురాధ, రాణి, హైమా, జ్యోతి, రమ, ప్రమీల, శశికళ, మౌనిక, చందన, చారి, విగ్నేష్, అరుణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## పేద ప్రజల ఉన్నంత వరకు ఎర్రజెండా బ్రతికే ఉంటుంది

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు: బి. అయోధ్య**

తొలిఅడుగు మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సోమవారం నాడు వజ్రా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి అయోధ్య గారు మాట్లాడుతూ పేదప్రజలు బతికివునంతవరకు ఎర్ర జెండా బతికే ఉంటుందని, వంద సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని,కార్మికులు కర్షకులు పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం సిపిఐ పోరాడుతుందని వారు అన్నారు.సామాన్యునికి పేద వారికి sc,st bc మైనార్టీ లకు అండగా నిలబడి వారికోసం పోరాడుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,కొన్ని హామీలు అమలు చేస్తున్నారని, మిగిలిన హామీలు కూడా ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా సమితి సభ్యుడు జంగం మోహన్ రావు, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్,జిల్లా సమితి సభ్యుడు ఎస్కే సర్వర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ శాఖ కార్యదర్శిగా వనంబోయిన గంగయ్య, సహాయ కార్యదర్శి మడకం శంకర్ కోశాధికారి జగన్నాథం సుంకయ మరియు 7 గురు తో నూతన కమిటీలు ఎన్నుకున్నారు.

## మృతినీ కుటుంబానికి ఆర్థిక సహాయం

తొలిఅడుగు చిన్న కోడూరు : మండల కేంద్ర లోని అనంతసాగర్ గ్రామానికి చెందిన యాద కనుకయ్య కురుమ గారు ఐదు రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కురుమ సంఘ సభ్యులు 50 కిలోల బియ్యం అందజేసిన కురుమ సంఘము మండలం అధ్యక్షులు అక్కి సంతోష్ కుమార్ మండల సంఘము సభ్యులు తిరుపతి రవి నర్సింహులు తిరుపతి లచ్చయ్య జగ్గయ్య పర్శరాములు తిరుపతి రాజు మల్లేశం తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ దళిత బహుజనుల భూములను గుంజుకోవడానికి

## మళ్లీ కెసిఆర్ అధికారంలోకి రావాలా

**అధికారం లేక హరీష్ కు మతిభ్రమించింది- ఆంకర్ మధు**

తొలి అడుగు చిన్నకోడూరు: వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆంకర్ మధు మాట్లాడుతూ అధికారం లేక హరీష్ రావుకు మతిభ్రమించిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేల ఎకరాల భూమిని అక్రమంగా దొరల పేరు మీదికి దొంగ పట్టాలు పొందారని ఆరోపించారు. కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని అన్నారు. ధరణి తీసుకొచ్చి వందల సంవత్సరాల నుంచి కాసు చేసుకుంటున్న భూమిని కబ్జాకాలం తీసేసి తిరిగి దొరల పేరు మీదికి అక్రమంగా పట్టాలు చేసుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో భూభారతి ద్వారా కాస్తు చేసుకుంటున్నా నిరుపేద రైతులకు వారి భూమి వారికి తిరిగి పట్టాలవుతుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు కక్కుతున్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సరిగ్గా లేదని దుష్ప్రచారాలకు తెర లేపుతున్నారన్నారు. హరీష్ రావుకు దమ్ముంటే అక్రమంగా భూపట్టాలపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ధరణి సబ్ కమిటీ చైర్మన్ గా ఉన్న హరీష్ రావు బిఆర్ఎస్ హయంలో ఎన్ని అక్రమాలను నిర్మూలించారు ధరణి ద్వారా అన్యాయానికి గురైన రైతులకు ఎంతమందికి న్యాయం చేయడం జరిగింది బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు మానుకోకుంటే సిద్దిపేట నియోజకవర్గంలో హరీష్ రావు ను తిరగనివ్వమని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పల్లె రాజు పాల్గొన్నారు.



## మండల స్థాయి వాలీబాల్ పోటీల విజేత

తొలి అడుగు వెల్గటూర్ ధర్మపురి :- వెల్గటూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా వెల్గటూర్ వాలీబాల్ టీం నిలిచింది. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గారి ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీసు శాఖ నిర్వహించిన ఈ టోర్నీని స్థానిక ఎస్సై ఉమాసాగర్ ప్రారంభించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. 6 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో విజేతగా నిలిచిన వెల్గటూర్ జట్టు త్వరలో ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలో పాల్గొనున్నది.ఈ సందర్భంగా ఎస్సై ఉమాసాగర్ మాట్లాడుతూ...క్రీడలతో శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు చెడు వ్యసనాలకు దూరం చేయడం ఉద్దేశ్యంతో ఈ టోర్నీ నిర్వహించినట్లు తెలిపారు. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి ఆసక్తి ఉన్న రంగంలో రాణించాలని తెలిపారు.తద్వారా మీ తల్లిదండ్రులకు,మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.చెడు కార్యకలాపాలపై మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు నక్క సురేష్,మూగల సంతోష్,రాజశేఖర్,మ్యకల వికాస్,ఆకుల సుమన్,పోలీసు సిబ్బంది నూనె కుమార్,క్రీడాకారులు పాల్గొన్నారు.

